# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,
తేది : 2 జూన్, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : తిరుమల తిరుపతి దేవస్థానంలో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బందిని ఎ.పి.సి.ఓ.ఎస్.లో విలీనం ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి – టైమ్‌స్కేల్ వర్తింపచేయాలి.**

**ఆర్యా!**

తిరుమల తిరుపతి దేవస్థానంలో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బంది భక్తులకు సేవలందించడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారు. అధికారం లోకి వచ్చిన 3 నెలల్లో ఈ కార్మికులకు టైమ్‌స్కేల్ ఇస్తామని తమరు హామీ ఇచ్చి ఉన్నారు. కానీ ఇప్పుడు టిటిడి యాజమాన్యం, పాలక మండలి సంయుక్తంగా వీరిని రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఎ.పి.సి.ఓ.ఎస్.లో విలీనం చేయాలన్న ప్రతిపాదన టిటిడి సిబ్బందిలో నిరసన వ్యక్తం అవుతోంది. టిటిడికి సేవలందించే ఔట్‌సోర్సింగ్ కార్మికులకు టిటిడినే బాధ్యత వహించి వ్యవహరించాలని కోరుతున్నారు. ఇది న్యాయ సమ్మతం.

టిటిడిలో సుమారు 7000 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అవికాక కొత్తగా ఆధీనంలోకి తీసుకున్న ఆలయాలకు, నూతనంగా నిర్మించిన ఆలయాలకు, విశ్రాంతి గృహాల కొరకు పోస్టులు మంజూరు కాలేదు. ఆ బాధ్యతలు కూడా టిటిడి ఔట్‌సోర్సింగ్ సిబ్బందే నెరవేరుస్తున్నారు. దీనితో టిటిడి రెవెన్యూ మిగుల్చుకుంటోంది. అలాంటపుడు వారికి తగిన న్యాయం చేయడం టిటిడి కనీస బాధ్యత.

టిటిడిలో 20 ఏళ్లుగా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో వేలాది మంది పనిచేస్తున్నారు. ఇదివరకు 5 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని ఇండివిడ్యువల్ అగ్రిమెంట్ కింద తీసుకుని వారికి ఉద్యోగభద్రత కల్పించారు. టిటిడిలో ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని రాతపరీక్ష లేదా ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ కూడా అనుసరించారు. ఇప్పుడు ఎ.పి.సి.ఓ.ఎస్.లోని కొత్త రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం చాలామంది ఉద్యోగాలు ఇన్ని సంవత్సరాల తరువాత ప్రమాదంలో పడనున్నాయి. టిటిడిలోని సెంట్రలైజ్డ్ ఔట్‌సోర్సింగ్ సెల్ (సి.ఓ.సి)ను బలోపేతం చేసి, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని యాజమాన్యం ఎం.పి.సి.ఓ.యస్.లో విలీనం చేసే ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాం. కనుక తమరు అందరికీ టైం స్కేల్ వర్తింపజేసి హామీని అమలు చేయాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి

కాపీ టు :
శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు
శ్రీ వై.వి.సుబ్బారెడ్డి, టిటిడి పాలక మండలి అధ్యక్షులు,
శ్రీ అనిల్‌కుమార్ సింఘాల్, ఈ.వో., టిటిడి